క్లుప్తంగా

పాకల-సింగరాయకొండ రైల్వేగేటు మూసివేత



మూసివేసిన రైల్వేగేటు

సింగరాయకొండ: సింగరాయకొండ రైల్వేస్టేషన్ పరిధిలోని పాకల – సింగరాయకొండ 187/టీ లెవల్ క్రాసింగు గేటును ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. వాహనదారులు సోమరాజుపల్లి రైల్వే గేటు నంబరు 186 ద్వారా ప్రయాణించాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

సింగరాయకొండ: మండలంలోని శానంపూడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు చిలకపాటి సుధాకరరావు తెలుగు బాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం పద్య పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్ఎం వీరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ



పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో కిరణ్‌కుమార్

సింగరాయకొండ:మండలంలోని గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో కిరణ్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. రాబోయే రోజులు చాలా కీలకమని, ప్రతిఒక్కరూ కష్టపడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాల్సిన విధానాలను వివరించారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీఎస్‌వీకే ప్రసాదరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఇండస్ట్రియల్ విజిట్స్‌తో పరిజ్ఞానం పెంపు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

పీసీపల్లి: ఐటీ ఇండస్ట్రియల్ విజిట్లు విద్యార్థుల్లో ఆలోచనా పరిజ్ఞానాన్ని పెంపొందిస్తాయని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఐటీ ట్రైనర్ నాగార్జునరెడ్డి అన్నారు. హైస్కూల్ 9, 10వ తరగతి విద్యార్థులను ఒకేషనల్ ఎడ్యుకేషన్లో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాన్ని కనిగిరి మండలం ఏబీఆర్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కాలేజీలో ల్యాబ్‌లను పరిశీలించి పలు విషయాల గురించి ఐటీ ట్రైనర్ నాగార్జునరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల నరసింహారావు, ఆదినారాయణ, ఉషారాణి, మహేశ్వరి పాల్గొన్నారు

ఆర్యవైశ్య సంఘ మండలాధ్యక్షునిగా బాల



బాల సత్యనారాయణకు నియామక పత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు

పొన్నలూరు: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థాన ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల నూతన కమిటీని ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షునిగా పరుచూరివారిపాలెం గ్రామానికి చెందిన దింటకుర్తి బాల సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడిగా కనమర్లపూడి చలపతిరావు, ప్రధాన కార్యదర్శిగా మొదడుగు సురేంద్రబాబు, కోశాధికారిగా కేదారిశెట్టి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ మీడియా కో ఆర్డినేటర్ చక్కా వెంకట కేశవరావు, జిల్లా వాసవీ సేవాదళ్ కోశాధికారి ఇన్నమూరి శ్రీను, దమ్మాల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

మా భాషలోనే చదువుకోనివ్వండి..!

- ఉర్దూ స్కూల్ తెలుగు మీడియంలో విలీనం
- వ్యతిరేకిస్తున్న ఎస్ఎంసీ, ముస్లిం సంఘాలు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు



ఉర్దూ స్కూల్ విలీనం చేయవద్దని నిరసన తెలుపుతున్న తల్లిదండ్రులు

కందుకూరు రూరల్:

'మా భాషలో మమ్మల్ని చదువుకోనివ్వండి..ఉర్దూ మీడియం చదువుకునే విద్యార్థులను తెలుగు మీడియం స్కూల్‌లో విలీనం చేసి మా చదువులను బుగ్గిపాలు చేయవద్దని' విద్యార్థులు వేడుకుంటున్నారు. విద్యాశాఖ అధికారుల అత్యుత్సాహమో లేక రాజకీయ ఒత్తిళ్లో గానీ ఉర్దూ పాఠశాలపై కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ కన్నెర్ర చేసింది. దీనిపై ముస్లిం సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

లింగసముద్రం మండలం పెదపవని గ్రామంలో ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలను 1947లో స్థాపించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులతోపాటు ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది. ప్రభుత్వం కూడా ఎస్ఎంసీ సభ్యుల తీర్మానం ప్రకారమే పాఠశాలను కొనసాగించాలని కోరారు. ప్రస్తుతం లింగసముద్రం మండలంలో పని చేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు ఎస్ఎంసీ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా సవరణ ఉత్తర్వులకు విరుద్ధంగా ఆ మైనర్ మీడియం ఉర్దూ పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగించడం లేదు. ఈ పాఠశాలలోని 6, 7, 8వ తరగతులను అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తున్నారు.

ప్రస్తుతం ఈ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 86 మంది, 6 నుంచి 8వ తరగతి వరకు 52 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉర్దూ మీడియంలో విద్యనభ్యసిస్తున్నారు. ఈ విలీన ప్రక్రియ వల్ల మాతృభాష బోధనకు ఆటంకం ఏర్పడుతుంది. ముస్లిం బాలికలు డ్రాప్ అవుట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా ఇప్పటి వరకు ఉర్దూ మీడియంలో చదివి తిరిగి తెలుగు మీడియం పాఠశాలలో చదువుకోవాలంటే విద్యార్థులు ఇష్టపడటం లేదు. ఇప్పటి వరకు విద్యాబోధన, ఉన్నత పాఠశాలలో విద్యాబోధనలో వ్యత్యాసం ఉంటుంది. 6 నుంచి 8వ తరగతి విద్యార్థులు తెలుగు మీడియంలోకి వెళ్లి చదువుకోవాలంటే ఇబ్బందేనని విద్యార్థులు వాపోతున్నారు.

ముస్లిం మాతృ భాషను నిర్వీర్యం చేయాలనే కుట్ర

ముస్లిం మాతృ భాష అయిన ఉర్దూ మీడియం పాఠశాలలను నిర్వీర్యం చేయాలనే కుట్రతోనే కూటమి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని ముస్లిం సంఘాల నేతలు మండిపడుతున్నారు. విలీనంతో మైనర్ మీడియం పాఠశాలను పూర్తిగా ఎత్తివేస్తారు. ఒక పక్క ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యుల అభిప్రాయాల మేరకు నిర్ణయాలు ఉంటాయని చెబుతూనే విద్యాశాఖ అధికారుల చేయాల్సిన పనులు చేసేస్తున్నారు.

మాతృ భాష కుంటుపడుతుంది



మాతృ భాషలో ఉన్న పాఠశాలలను తొలగిస్తే మాతృ భాష కుంటుపడుతుంది. 6 నుంచి 8వ తరగతి వరకు 86 మంది విద్యార్థులు ఉన్న ఉర్దూ మీడియం విద్యార్థులను తెలుగు మీడియం పాఠశాలలో విలీనం చేయడం సరైనది కాదు. ఈ నిర్ణయాన్ని విద్యాశాఖాధికారులు పునరాలోచించాలి.

షేక్ మహబూబ్‌బాష, ముస్లిం ఐక్యవేదిక కందుకూరు అధ్యక్షులు

ఉర్దూ పాఠశాలలు ఎత్తివేసే కుట్ర



ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉర్దూ పాఠశాలలను ఎత్తివేసే కుట్ర చేస్తోంది. ముస్లిం విద్యార్థుల చదువులపై ఈ ప్రభావం పడుతుంది. దీని వల్ల ముస్లిం బాలికలు చదువుకు దూరమయ్యే అవకాశం ఉంది. విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఆలోచించి ముస్లింలకు న్యాయం చేయాలి.

– షేక్ నయీముల్లా, ముస్లిం ఐక్య వేదిక నాయకులు

మా పాఠశాలలోనే చదువుకుంటాం



మా ఉర్దూ పాఠశాలలోనే చదువుకుంటాం. ప్రస్తుతం మమ్మల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి వెళ్లమంటున్నారు. మాకు ఇష్టం లేదు. ఇలా అయితే మా తల్లిదండ్రులు కూడా చదివించరు. మాకు దగ్గర ఉన్న ఉర్దూ పాఠశాలలోనే చదుకుంటాం. దీనిపై అధికారులు ఆలోచించి మాకు న్యాయం చేయాలి.

– సయ్యద్ సుహాన, 6వ తరగతి విద్యార్థిని

బొర్రారెడ్డికి నేతల అభినందనలు



బొర్రారెడ్డిని సన్మానిస్తున్న పీసీపల్లి యువకులు

పీసీపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా వరుసగా నాలుగోసారి నియమితులైన గోపవరపు బొర్రారెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. శుక్రవారం బొర్రారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాలుగోసారి కూడా మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకు, కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొర్రారెడ్డిని పలువురు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో జిల్లా కార్యదర్శి నరసింహారావు, మూల రామచంద్రారెడ్డి, దళిత సంఘ నాయకుడు నేలపాడు రవి, లక్ష్మయ్య, రాజేష్, మూల మాలకొండారెడ్డి, సంజీవరావు, మోహన్ ఉన్నారు. బొర్రారెడ్డికి ఎంపీపీ అత్యల జఫన్యా, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం, ఓకే రెడ్డి, ఎంపీటీసీలు భూమిరెడ్డి కొండారెడ్డి, మూలే నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చెరుకూరి స్వప్నకుమారి, మాజీ సొసైటీ అధ్యక్షుడు పోలు జయరాంరెడ్డి, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, సుదర్శనం, యారవ నరసింహ, నరాల కొండారెడ్డి, నల్లగంగుల శ్రీనివాస్ యాదవ్, వీరంరెడ్డి శివకొండారెడ్డి, రేగుల బాలయ్య, పరిమి వెంకటరావులు అభినందనలు తెలిపారు

ఆలయ ముఖద్వారానికి వెండి తొడుగు అందజేత



చైర్మన్, ఈఓకు వెండి ముఖద్వారాన్ని అందజేస్తున్న దాతల ప్రతినిధులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ముఖద్వారం ధర్వాజకు సుమారు 30 కేజీల వెండితో చేసిన తొడుగును దాతలు సమకూర్చారు. ఈ సందర్భంగా శుక్రవారం దాతలు మంగోపేటకు చెందిన బొల్లా వెంకటస్వామి, బొల్లా వెంకట సుబ్బయ్యలు, వారి ప్రతినిధులు పోకా వినోద్‌కుమార్, బహునాదం శివప్రసాదాచారిల చేతుల మీదుగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో ఆలయ ఈఓ, చైర్మన్‌కు అందజేశారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

మహాశివరాత్రి సందర్భంగా నారాయణస్వామి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ, చైర్మన్‌లకు పలు సూచనలు చేశారు. తాగునీరు, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కొమ్మినేని వెంకట్రావు, బొబ్బూరి రమేష్, చావా సుబ్బయ్య, ఎన్సీ మాలకొండయ్య, స్థానికులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

సింగరాయకొండ: స్థానిక గురుకుల పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ 40, బైపీసీ 40, సీఈసీ 40 సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు మార్చి 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 5వ తరగతికి, మధ్యాహ్నం ఇంటర్‌కి నిర్వహించే రాత పరీక్షలో వచ్చిన ఫలితాల ఆధారంగా గురుకులంలో సీట్లను భర్తీ చేయనున్నట్లు చెప్పారు.

దాతృత్వం అభినందనీయం



ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

పీసీపల్లి: పేద విద్యార్థుల పట్ల దాతృత్వం అభినందనీయమని డిప్యూటీ తహసీల్దార్ ధర్మతేజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దివాకరపురం ప్రాథమిక పాఠశాలలో దాతలు బాల అంకయ్య రూ.5 వేలు, ప్రధానోపాధ్యాయురాలు అరుణ రూ.10 వేల సాయంతో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం, రవి రూ.10 వేల సాయంతో ఏర్పాటు చేసిన ఫ్రిజ్‌ను మండల విద్యాశాఖ అధికారులు సంజీవ్, శ్రీనివాసాచారి ప్రారంభించారు. పేద విద్యార్థులు తాగేందుకు శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేద విద్యార్థులు చదువుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. వేమూరి రామయ్య, ఎబినేజర్, వీరయ్య, పి.జోసఫ్, బ్రహ్మయ్య, మల్లికార్జున, సుదర్శనం, అబ్దుల్ సుభాన్, గుంటుపల్లి పోతులూరయ్య, నరసింహారెడ్డి, త్రివేణి పాఠశాల చైర్మన్ ఆదిలక్ష్మి, వెంగళరెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు. దాతలను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు

బాలల హక్కులు కాపాడటం అందరి బాధ్యత

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): బాలల హక్కులకు భంగం కలగకుండా కాపాడటం అందరి బాధ్యతని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి ఆర్డీఓ కార్యాలయంలో బంగారు బాల్యం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల పిల్లల అందరికి విద్య,వైద్యంతో పాటు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంగా బంగారు బాల్యం కమిటీలు పని చేస్తున్నాయన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, అప్పుడే డ్రాపౌట్ తగ్గించవచ్చన్నారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో భాగంగా బాల కార్మిక వ్యవస్థను రూపుమాపే ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహాలు నిలిపి వేసినందుకు బంగారు బాల్యం కమిటీలు బాగా పని చేస్తున్నందుకు అభినందించారు. అన్ని శాఖల అధికారులు, టాస్క్‌ఫోర్స్ మిషన్ శక్తి సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

టంగుటూరు: స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర విజన్–2047 లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి సూచించారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కొండపి నియోజకవర్గ రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీరాజ్, వెలుగు, డ్వామా, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్–2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ భూ రీ సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

వీఆర్వోల సంఘ డైరీ ఆవిష్కరణ

కొండపి: గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వోలు) సంఘ 2025 డైరీని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.మురళి శుక్రవారం ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్లు బి.రవికుమార్, కె.డేవిడ్‌రాజు, కె.కాశయ్య, సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ వి.వాణి, ఒంగోలు డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు సీహెచ్ అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు కె.సుశీల, సెక్రటరీ మాధవి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరిని అభివృద్ధి చేయడమే లక్ష్యం

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): కనిగిరి పట్టణాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం కనిగిరి పట్టణం బొడ్డు చావిడి వద్ద రూ.25 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి రోడ్లు అందంగా ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసఫ్ పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

టంగుటూరు: గ్రూప్–2 పరీక్ష ఏర్పాట్లను ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి టంగుటూరులో పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపి పోలీస్‌స్టేషన్ తనిఖీ...

కొండపి: సాధారణ తనిఖీల్లో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్‌ను కనిగిరి డీఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులు పరిశీలించి ఎస్సై, సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో క్రైం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సై ప్రేమ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు మాజీ మంత్రి ఆదిమూలపు పరామర్శ



రామారావును పరామర్శిస్తున్న ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పెదనబోయిన రామారావు తల్లి కోటేశ్వరమ్మ అనారోగ్యం కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గ్రామానికి వెళ్లి రామారావును, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి, నాయకుడు పాకనాటి సుబ్బారెడ్డి, పార్టీ మైనారిటీ సెల్ నాయకుడు షేక్ సుల్తాన్, ఉప సర్పంచి కాళహస్తి వెంకారెడ్డి, మసన వెంకట్రావు, అరవ శ్రీను, మాజీ ఎంపీటీసీ బుళ్లా కోటేశ్వరరావు, గొల్లబోతు గోవర్ధన్, సయ్యద్ ఆబీద్‌ఆలీ, పాకనాటి రమణారెడ్డి, షేక్ కరీం, షేక్ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): మహాశివరాత్రి సందర్భంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక గార్లపేట రోడ్డులోని ఓల్డేజ్ హోం వెనుక నియోజకవర్గ స్థాయిలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. టోర్నమెంట్‌ను మున్సిపాల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పీటీసీ సభ్యుడు మడతల కస్తూరిరెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సర్వసాధారణమన్నారు. రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, జిల్లా వలంటీర్ విభాగ అధ్యక్షుడు రసూల్, పీసీపల్లి మండల అధ్యక్షుడు జి.బొర్రారెడ్డి, నియోజకవర్గ వివిధ విభాగ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, నాగమణి, గూడూరి లింకన్, గొల్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, గురవాజి పేట సర్పంచ్ కుమ్మరికుంట రవి, వెంకటేశ్వర్లు, ప్రతాప్, భాస్కర్, ఉమాశంకర్, లక్ష్మీనారాయణ, కేశవ, నరేష్, బ్రహ్మయ్య, ఈర్ల శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి సమష్టి కృషి



మల్లికార్జునరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలో వైఎస్సార్ సీపీ బలోపేతానికి నాయకులను కలుపుకుని సమష్టిగా కృషి చేస్తానని సీఎస్‌పురం మండల నూతన అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆయన కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షునిగా నియమితులైన ఆయన్ను వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను నెరవేర్చుతానన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయ పథంలో నడిచేలా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి, మితికాల గురవయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డిలు అభినందనలు తెలిపారు. సిద్దు వెంకటరెడ్డి, బసివి చంద్రశేఖర్, గడ్డం రంగారెడ్డి, పీరం వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి, పాలుగుళ్ల శశి, రమణారెడ్డి, ఇండ్ల బాలయ్య పాల్గొన్నారు.

పుట్టుకతో వచ్చే దివ్యాంగత్వాన్ని నయం చేయవచ్చు



ఇంటింటా సర్వే చేస్తున్న సీహెచ్ఓ, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది

సీఎస్‌పురం (పామూరు): పిల్లల్లో పుట్టుకతో వచ్చే దివ్యాంగత్వాన్ని నయం చేయించుకోవచ్చని సీహెచ్ఓ గంథం శామ్యేల్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం సీఎస్‌పురంలో నిర్వహించిన ఇంటింటా సర్వే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పిల్లల్లో పుట్టుకతో వచ్చిన దివ్యాంగత్వాన్ని గుర్తించేందుకు ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే వచ్చిన దివ్యాంగత్వాన్ని చికిత్స ద్వారా తొలగించవచ్చని, చికిత్స అవసరమైన పిల్లలకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందించేందుకు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త రజని, మెహరున్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీ హోమం



చండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

సీఎస్‌పురం (పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మండలంలోని మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం వేద మంత్రాలతో రుత్వికులు చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ, పప్పు శ్రీకాంత్‌లు నారాయణస్వామి వారికి అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రికి స్వామివారికి పల్లకి సేవ, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామి వారికి గరుడ వాహనంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమినేని వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం, వసతులు కల్పించారు.

రైతు విశిష్ట గుర్తింపు కార్డుతో ఉపయోగం

టంగుటూరు: రైతు విశిష్ట గుర్తింపు కార్డుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మండలంలోని టంగుటూరు, ఎం.నిడమలూరు, పొందూరు గ్రామాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌రావు, మండల వ్యవసాయ అధికారి జీ స్వర్ణలతతో కలిసి శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వరరావు పరిశీలించారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న సీఐ భీమానాయక్

పామూరు: ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్ సాధ్యమని సీఐ ఎం.భీమానాయక్ అన్నారు. స్థానిక ఒమేగా జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం కళాశాలలో వివేకా, ఒమేగా విద్యా సంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ భీమానాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. అదేవిధంగా విద్యార్థి దశ నుంచే సమాజ సేవాభావం కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలపై బయటకు వెళ్లే సందర్భంలో విధిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ బైరెడ్డి జయరామిరెడ్డి, కార్యదర్శి బండి భాస్కర్‌రావు, వెంగళరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మహాలక్ష్మయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎం.రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి



అట్టలు అందజేస్తున్న గయాజ్

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్ తరాలకు మార్గదర్శులుగా నిలవాలని రాష్ట్ర జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు గాయాజ్ అన్నారు. శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, అట్టల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పందిటి మోహన్‌రావు, ప్రిన్సిపాల్ పద్మావతి, తులసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొగాకులో అన్య పదార్థాలు లేకుండా చూడాలి

కొండపి: పొగాకులో అన్య పదార్థాలు లేకుండా చూడాలని కొండపి వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ సూచించారు. మండలంలోని ఆదర్శ గ్రామమైన చౌటపాలెం గ్రామంలో శుక్రవారం పొగాకులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు, ఆకు రెలుచుట, క్యూరింగ్, గ్రేడింగ్‌లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పొగాకు పంట, ఆకు అల్లే ప్రాంతాలు, గ్రేడింగ్ చేస్తున్న పందిళ్లను తనిఖీ చేసి రైతులకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఐటీసీ కంపెనీ మేనేజర్ రాజశేఖర్, జీపీఐ కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావు, ఎఫ్ఓ సాగర్‌బాబు, మోతిలాల్, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.